క్లుప్తంగా

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి



డెంగీ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

అమడగూరు: డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం మహమ్మదాబాద్‌లో డెంగీ నివారణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు డెంగీపై అవగాహన కల్పించారు. తొలుత వీధుల్లో పర్యటించి చెత్తను తొలగించారు. అపరిశుభ్రత నెలకొన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అనంతరం వ్యాధి నివారణకు సలహాలు ఇచ్చారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 104 వాహన చికిత్సలను పరిశీలించారు. తర్వాత గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందికి సూచనలిచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారి అపర్ణ, సీహెచ్‌ఓ ఫక్రుద్దీన్, సిబ్బంది సూర్యకుమారి, సోబియా, కార్తీక్, గీతమ్మ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీ ఆలయానికి వాటర్ ప్లాంట్ వితరణ



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి కెనరా బ్యాంక్ వారు ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంటును శుక్రవారం అందజేశారు. భక్తుల సౌకర్యార్థం అమృతవల్లి సదన్‌లో వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. అనంతరం వాటర్ ప్లాంటును ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు బ్యాంక్ అధికారులకు ప్రసాదం అందజేశారు. అలాగే శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ మధు, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ



జక్కల ఆదిశేషును పరామర్శిస్తున్న సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులు రెడ్డి

తనకల్లు: వైఎస్సార్‌సీపీ నేత జక్కల ఆదిశేష తల్లి జక్కల అక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం బొంతలపల్లిలో అక్కమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జెడ్పీటీసీ జక్కల జ్యోతి, జక్కల ఆదిశేష కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఆర్థికసాయం అందజేత

కదిరి టౌన్: పట్టణంలోని అడపాల వీధికి చెందిన మహమ్మద్ రఫీ గురువారం రాత్రి ప్రమాదవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి కదిరి ఏరియా ఆస్పత్రిలో మృతదేహానికి నివాళులు అర్పించారు. రూ.10 వేల సాయం అందజేశారు.

జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యుడిగా రవిచంద్రారెడ్డి



రవిచంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యుడిగా కురుమాల రవిచంద్రారెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు రవిచంద్రారెడ్డిని సన్మానించారు. రైతులకు న్యాయం చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని రవి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి, నల్లమాడ పార్టీ కన్వీనర్ కుళ్లాయి నాయక్, ఎంపీటీసీ రామప్ప, నాయకులు వెంకటరెడ్డి, కేశప్ప, లాయర్ నాగమల్లా రెడ్డి, బీసీ నాయకులు రవిప్రకాష్, మైనార్టీ నాయకులు హబీబుల్లా, గిరిజాపతి, సర్పంచ్ కుల్లాయప్ప, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, ఓబుళరెడ్డి, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు ముద్దాయిల అరెస్ట్

కదిరి టౌన్: పట్టణానికి చెందిన నగేష్, గంగాధర్‌ను పాత గంజాయి కేసులో అరెస్ట్ చేసినట్లు సీఐ మధు తెలిపారు. శుక్రవారం వీరు బాలప్పగారిపల్లి తండా నుంచి కుమ్మరవాండ్ల పల్లికి వెళ్లే దారిలో ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రిమాండ్‌కు పంపారు.

నిను మరువం రాజన్నా..

- వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సంక్షేమ విప్లవం
- గుర్తుండి పోయేలా నియోజకవర్గానికి నిధుల మంజూరు

సందర్భం నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి



కదిరిలో నిర్మించిన శాశ్వత మంచినీటి పథకం

కదిరి: కదిరి నియోజకవర్గ అభివృద్ధికి దివంగత నేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివి. ఆయన ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఎంతోమందికి లబ్ధి చేకూరింది. నేడు వైఎస్ జయంతి సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి పనులను కొన్ని గుర్తు చేసుకుందాం..

- ముఖ్యమంత్రి హోదాలో డాక్టర్ వైఎస్సార్ ఓ సారి కదిరికి విచ్చేసినప్పుడు ఇక్కడ ప్రజలెదుర్కొంటున్న మంచినీటి సమస్య ఆయన దృష్టికి వచ్చింది. వెంటనే రూ.100 కోట్లతో శాశ్వత మంచినీటి పథకాన్ని ప్రవేశపెట్టారు. కదిరి ప్రజల మంచినీటి సమస్యకు పరిష్కారం చూపారు.
- కదిరిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని అప్పట్లో కొందరు వైఎస్సార్‌ను కోరడంతో వెంటనే స్పందించారు. కళాశాల ఏర్పాటుకు రూ 7.40 కోట్లు విడుదల చేశారు. దాని నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు అప్పట్లో స్థలం చూపడంలో జాప్యం చేయడంతో వైఎస్ హయాంలో నిర్మాణం కాలేదు. తర్వాత అవే నిధులు వెచ్చించి కదిరి–పులివెందుల రహదారిలో నిర్మించారు.
- కదిరిలో ఎంపీడీఓ కార్యాలయం ఒకప్పుడు వలీసాబ్ రోడ్డులో అద్దె భవనంలో ఉండేది. హిందూపురం రోడ్డులో రూ.50 లక్షల నిధులు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించారు.
- రెండో విడత హంద్రీ–నీవా ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా వైఎస్ హయాంలో కదిరి రూరల్ పరిధిలోని దిగువ చెర్లోపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికి వైఎస్ శిలాఫలకం వేసి పనులు ప్రారంభించారు. ఆయన హయాంలోనే దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను నింపాలనేది వైఎస్ కోరిక. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ మిగిలిపోయిన 20 శాతం పనులు పూర్తి చేయడానికి చాలా కాలం పట్టింది. ఆ నీటితో ప్రస్తుత ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి నియోజకవర్గంలోని అన్ని చెరువులనూ నింపారు.
- తనకల్లులో రూ.1.20 కోట్లు వెచ్చించి 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు.
- తనకల్లు మండలం సీజీ ప్రాజెక్ట్ సమీపంలో రూ.3 కోట్లతో ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను నిర్మించారు.
- నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటయ్యాయి.
- నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతవాసుల దాహం తీర్చేందుకు రూ.8 కోట్లు మంజూరు చేశారు.
- లో ఓల్టేజీ సమస్యతో రైతన్నల ఇబ్బందులను గుర్తించిన వైఎస్ ప్రతి మండలంలోనూ 33 కేవీ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయించారు.
- నియోజకవర్గంలోని ప్రతి మండలానికి కస్తూరిబా పాఠశాలలు మంజూరు చేశారు.
- గాండ్లపెంట మండలంలో తెగిపోయిన కొండారెడ్డి చెరువుకు వైఎస్ మరమ్మతులు చేపట్టారు.
- దిరిలో వేరుశనగ పరిశోధనా కేంద్రం అభివృద్ధికి అప్పట్లో వైఎస్ రూ.10 కోట్లు మంజూరు చేయడంతోనే నేడు కదిరి వేరుశనగ రకాలు దేశ వ్యాప్తంగా సాగులో ఉన్నాయి.
- ఇంకా వైఎస్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 లాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మంది కదిరి నియోజక వర్గ ప్రజలు లబ్ధి పొందారు. అందుకే ఆయన్ను అందరూ తమ గుండెల్లో దాచుకున్నామని చెబుతున్నారు. రాజన్న రాజ్యం ఒక సువర్ణయుగంలా సాగిందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.

ప్రతి కుటుంబానికీ లబ్ధి



వైఎస్ హయాంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరింది. ఆయన ఇప్పటిదాకా ఉన్నట్లయితే రాష్ట్ర విభజన కూడా జరిగేది కాదు. ప్రతిపక్షాలు సైతం వైఎస్ పాలనను పొగడక తప్పలేదు. ఆయన తనయుడు వైఎస్ జగన్ కూడా తండ్రికి తగ్గ పాలన అందిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ అంటే చాలా ఇష్టం.

– గంగాధర్, కదిరి

అందరూ అభిమానించే నేత వైఎస్సార్



మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారు. హంద్రీ–నీవా ద్వారా కృష్ణా జలాలను కదిరి ప్రాంతానికి తీసుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు ఆయన ప్రవేశపెట్టిందే. దేశ వ్యాప్తంగా వైఎస్ పేరు తెలియని వారు లేరు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

– సిద్దారెడ్డి, కదిరి ఎమ్మెల్యే

కలెక్టరేట్ ముట్టడి అట్టర్‌ప్లాప్

పుట్టపర్తి టౌన్: రైతు సమస్యలపై శుక్రవారం టీడీపీ నాయకులు చేపట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జనం లేక వెలవెలబోయింది. ముఖ్యమంత్రి జగన్ పంటల బీమా సొమ్మును శనివారం రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇది జీర్ణించుకోలేని టీడీపీ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం తలపెట్టింది. మాజీ మంత్రులు పల్లెరఘునాథరెడ్డి, పరిటాల సునీతమ్మ, మాజీ ఎమ్మెల్యేలు బీకే పార్థసారధి, కందికుంట ప్రసాద్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తదితరులు గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం డీఆర్‌ఓ కొండయ్యకు వినతిపత్రం అందజేసి, వెనుదిరిగారు. కాగా.. రైతు సమస్యలు, పంట నష్ట పరిహారంపై టీడీపీ నాయకులు మాట్లాడలేదు. సమావేశం అంతా ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను విమర్శించారు.

టీడీపీ నాయకుల దురుసు ప్రవర్తన

కలెక్టరేట్ కార్యాలయం గేట్ వద్ద మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్పను పోలీసులు అడ్డుకున్నారు. అనుచరుడు ఎల్‌ఐసీ నరసింహులు మాజీ ఎంపీని అడ్డుకుంటావా? అంటూ దురుసుగా ప్రవర్తించాడు. దీంతో పోలీసులు, టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. డీఎస్పీ వాసుదేవన్ కలగజేసుకుని సర్దిచెప్పారు.

అనారోగ్యంతో ఎంపీటీసీ మృతి

కదిరి అర్బన్: మండల పరిధిలోని కే.బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ డి.అంజనాదేవి (50) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మధుకర్‌రెడ్డి సతీమణి అంజనాదేవి అనారోగ్యంతో బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ అంజనప్ప తదితరులు నివాళులు అర్పించారు.

‘దళితులకు ద్రోహం చేసింది పరిటాల కుటుంబమే’



మాట్లాడుతున్న దళిత నాయకులు

రామగిరి: రామగిరి ప్రాంతంలో గతంలో నక్సలిజం, ఫ్యాక్షన్ రాజకీయాలకు దళితులను బలిపశువులుగా చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంది పరిటాల కుటుంబమేనని వైఎస్సార్‌సీపీ మండల దళిత నాయకులు బండారు అనిల్‌కుమార్, సీ. ముత్యాలు, కుంటిమద్ది ఓబిలేసు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలువురు దళిత సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు మండలం బి.యాలేరులో ఇళ్ల పట్టాల పంపిణీ విషయంలో పరిటాల కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ నాయకులు అనవసరమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు. పరిటాల సునీత స్వార్థ రాజకీయాల కోసం మరోసారి దళితులను బలిపశువులు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. పరిటాల కుటుంబం గత 40 ఏళ్లుగా దళితులు, బీసీలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. గతంలో జరిగిన నక్సల్ ఉద్యమాల్లో పరిటాల శ్రీరాములుతో పాటు చనిపోయిన హరిజన లింగన్న, బోయ రామాంజనేయులు కుటుంబాలు ఈరోజు ఆర్థికంగా అధ్వాన స్థితిలో ఉంటే, పరిటాల కుటుంబం మాత్రం రూ.వేల కోట్లకు పడగలెత్తిందన్నారు. పరిటాల రవీంద్ర హయాంలో ఆర్‌ఓసీ ముసుగులో హరిభూషణ్, రవీంద్ర, వెంకటేష్ నాయక్ లాంటి దళిత, గిరిజన నాయకులను హతమార్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని దళిత సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండారు లింగన్న, ముత్యాలు, కొల్లప్ప, శెట్టి ముత్యాలు, శీనా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు





విజయశేఖర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, సూర్యనారాయణ




ఆదినారాయణరెడ్డి, బాబావలి

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. నల్లమాడ మండలానికి సంబంధించిన కమిటీల జాబితాను శుక్రవారం పార్టీ కార్యాలయం విడుదల చేసింది. మండల గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షుడిగా వంకరకుంటకు చెందిన విజయశేఖర్‌రెడ్డి, మండల ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడిగా మూలప్పగారిపల్లికి చెందిన విశ్వనాథరెడ్డిని నియమించారు. ట్రేడ్ యూనియన్ విభాగం మండల అధ్యక్షుడిగా రెడ్డిపల్లికి చెందిన బాబావలి, పంచాయతీ రాజ్ విభాగం మండల అధ్యక్షుడిగా రాగానిపల్లికి చెందిన ఆదినారాయణరెడ్డిని నియమించారు. సేవాదళ్ విభాగం మండల అధ్యక్షుడిగా శీకివారిపల్లికి చెందిన సూర్యనారాయణను నియమించారు. వీరితో పాటు ప్రతి కమిటీలోనూ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మొత్తం 20 నుంచి 28 మంది ఉంటారన్నారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి నూతన కమిటీల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ‘జగనన్న సురక్ష’



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

గాండ్లపెంట/ధర్మవరం రూరల్/ముదిగుబ్బ/బత్తలపల్లి/పుట్టపర్తి/తలుపుల/ప్రశాంతి నిలయం/తనకల్లు/ధర్మవరం/కనగానపల్లి: ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం కొనసాగింది. గాండ్లపెంటలో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ధర్మవరం మండలంలోని సంజీవపురం సచివాలయంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ శివారెడ్డి, తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, మాజీ ఎంపీపీ గుర్రం వనజ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 3, 4 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ భాగ్యరేఖ, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుర్యాగౌడ్, చైర్మన్ ఓబులపతి, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మి,తిప్పన్న పాల్గొన్నారు. బుక్కపట్నంలో మండలంలోని అగ్రహారం పంచాయతీలో లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే కనగానపల్లిలో నిర్వహించిన కార్యక్రమాల్లో ధర్మవరం ఆర్డీఓ తిప్పేనాయక్, ఎంపీపీ భాగ్యమ్మ జెడ్పీటీసీ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం
- ‘గడప గడపకూ మన ప్రభుత్వం’లో ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పీవీ సిద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ధర్మవరం: సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 31వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. వార్డులో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పలువురు వార్డు ప్రజలు వీధిలైట్ల కొరత ఉందని, సీసీరోడ్లు, డ్రైన్లు నిర్మించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆయన స్పందిస్తూ తక్షణం వార్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మరికొంత మంది సాంకేతిక కారణాలతో ఇంటి పట్టాలు, సామాజిక పింఛన్లు మంజూరు కాలేదని విన్నవించారు. వెంటనే సచివాలయ సిబ్బందితో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ డీఈ వన్నూరు స్వామి, తోపుదుర్తి రమణమ్మ, వార్డు ఇన్‌చార్జ్ తోపుదుర్తి వెంకటరాముడు, పట్టణ సచివాలయ కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, నాయకులు పెణుజూరు నాగరాజు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

ఓడీ చెరువు: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ పథకాలు అందిస్తున్నాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఓబుళరెడ్డిపల్లి, గంగిరెడ్డిపల్లి, కొండకమర్ల బొమ్మెర కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులకు పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, కన్వీనర్ రాజునాయుడు, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, సర్పంచ్ శ్రావణి, తొట్లి రంగారెడ్డి, జగన్మోహన్ చౌదరి, ఎంపీటీసీ గంగులమ్మ, మండల కో–ఆప్షన్ సభ్యుడు నిషార్ అహమ్మద్, మాజీ సర్పంచ్ మారెన్న, నాయకులు నాగప్ప, డీలర్ రమణ, నరసింహులు, హనుమంతు నాయక్, జైపాల్‌రెడ్డి, కేశవ, వెంకటనారాయణ, ఆంజనేయులు, నరేష్ రెడ్డి, జగన్నాథరెడ్డి, తహసీల్దార్ రామనాథరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దీపికారెడ్డి, హౌసింగ్ ఏఈ హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

నల్లమాడ: మండలంలోని నల్లసింగయ్యగారిపల్లికి చెందిన ఆర్‌టీసీ ఉద్యోగి శివయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద కోలుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డీవీ రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ లబ్ధి

ఎన్పీకుంట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గొకనపల్లి సచివాలయం టీ.ఎన్.పల్లి పంచాయితీ లోని చల్లవాండ్లపల్లి, చయ్యప్పగారిపల్లి, ఆసంవారిపల్లి, టీ.ఎస్.పల్లి, హరిజనవాడ, దిన్నిమీదపల్లి, టీ.ఎస్.కొత్తపల్లి గ్రామాల్లో ‘గడప గడపకూ మన ప్రభుత్వం’ కార్యక్రమం జరిగింది. దిన్నిమీదిపల్లి హరిజనవాడ, దిన్నిమీదిపల్లి, టీ.ఎస్.కొత్తపల్లి గ్రామాల్లో వీధి రోడ్లు సరిగ్గా లేవని పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు. సీసీ రోడ్లు మంజూరు చేయాలన్నారు. నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసంవారిపల్లిలో ఓ మహిళ ఇంటి పట్టా సమస్యను చెప్పుకోవడంతో.. వెంటనే పరిష్కరించాలని వీఆర్‌ఓకు సూచించారు. టీఎస్.పల్లిలో ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. వీధిలో ఉండే వారి వ్యక్తిగత కారణాలతో రోడ్డు వేయలేక పోయామని వివరించారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, బీసీ నేత బాలకృష్ణ నాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ జి.లక్ష్మీప్రసన్న, సర్పంచ్ రామాంజులురెడ్డి, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, ఈఓఆర్డీ మనోహర్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, స్థానిక నాయకులు వెంకటరామిరెడ్డి, మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, అమర్నాథరెడ్డి, తిరుమలనాయుడు, హనుమంతురెడ్డి, గోవిందునాయక్, యూత్ కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి పాల్గొన్నారు.



ఓడీ చెరువు: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

సంక్షిప్త సమాచారం

పార్టీ బలోపేతానికి కృషి



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణక్క

ప్రశాంతి నిలయం: మహిళల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అరుణక్క పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అరుణక్క మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లోచర్ల విజయభాస్కర్ రెడ్డి నాయకులు కవిత, కన్యాకుమారి, మురళి, శంకర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాయి దివ్యకథామృతం



జ్ఞాపిక అందజేస్తున్న మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్

ప్రశాంతి నిలయం: పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ జోన్–8కు చెందిన భక్తులు శుక్రవారం సాయికుల్వంత్ సభా మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి ఎడ్యుకేర్ విద్యార్థులు సత్యసాయి బాల్యగాథను వివరిస్తూ నిర్వహించిన చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. సాయికుల్వంత్ సభా మందిరంలో గ్లోబల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన వక్తలు, ప్రముఖులను సన్మానించారు. అబుదాబి, బహ్రెయిన్, దుబాయ్, కువైట్, ఓమన్, ఖతార్, సౌదీఅరేబియా, సిరియా భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డోలా రాజారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూఏ రీజియన్ చైర్మన్ ముత్యాలప్ప, డిపో అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి మధుసూదన్, గ్యారేజ్ అధ్యక్షుడు డీఆర్ కుమార్, కార్యదర్శి హరికృష్ణ, పాల్గొన్నారు.

వ్యక్తిపై కట్టెతో దాడి

తలుపుల: మండలంలోని బట్రేపల్లి గ్రామానికి చెందిన కదిరయ్యను అదే గ్రామానికి చెందిన వెంకటరమణ కట్టెతో దాడి చేశాడు. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు.. పూసలయ్య అదే గ్రామంలోని ఓ బావిలో గురువారం సాయంత్రం చేపలు పడుతుండగా.. వెంకటరమణ గొడవ పడ్డాడు. అటుగా వెళ్తున్న కదిరయ్య ఇద్దరికీ సర్దిచెప్పేందుకు ప్రయత్నించాడు. కోపోద్రిక్తుడైన వెంకటరమణ.. కదిరయ్యపై కట్టెతో దాడి చేశాడు. కదిరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్ తెలిపారు.